దీపావళి కథల పోటీలో రూ.500 బహుమతి పొందిన కథ

# బంధాలు

జి. రమాకుమారి



'తప్పుకాదూ?' అన్నాడు ముసలాయన.

ఒక్కసారి తలవంచుకున్నాను. తప్పు చేశానా?

నేను చదువుకునే రోజుల్లో ఒకసారి తెలుగు మాష్టారన్నాడు. 'వీడిలా ఉన్నాడు కానీ కాలాంతకుడు. పదిమంది గొంతుకలు కోసేసి ఏమీ తెలియదన్నట్లు. అసలిలాంటి పనులెలా చేస్తారన్నట్లు చూడగలడు. వీణ్ణి నమ్మకూడదు.' కళ్ళు పెద్దవిచేస్తూ వేలితో నా గుండెమీద పొడుస్తూ అన్నాడాయన. మా చుట్టూ నలుగురైదుగురు మాష్టార్లున్నారు. నా స్నేహితులు కూడా ఉన్నారు. వాళ్ళందరిముందూ ఆయన నన్నలా అవమానించడం నాకు బాగోలేదు. ముక్కుపుటా లెగరేశాను. 'నవ్వొంటిగా చూసి తన్నేట్లున్నాడు వీడు.' అన్నాడా తెలుగు మాష్టారు మళ్ళీ. అందరూ పక పకా నవ్వారు. నేను నవ్వలేదు—

'పొరపాట్లు అందరూ చేస్తారు, అసలు, మనిషి కాకపోతే ఇంకెవరు చేస్తారు. పొర పాట్లు చెయ్యకపోతే దేవుళ్ళయిపోరూ? చెప్పు. నీ భార్య నిన్నేమంత కష్టపెట్టిం దని?' అన్నాడా ముసలాయన మళ్ళీ.

నేను తలెత్తలేదు. ఏదో స్టేషనులో ఆగకుండా జోరుగా పోతోంది రైలు. కంపార్టుమెంటులో ఎవరి గొడవల్లో వాళ్ళున్నారు.

చిన్నగా తలెత్తి కిటికీలోంచి బయటకు చూశాను. పచ్చని చీరకట్టుకున్న పల్లె పడుచొకామె పరుగులాంటి నడకతో పోతోంది. జయంతి కిలాంటి చీరలంటే చాలా యిష్టం— జయంతి నా ఎదురుగా నిల్చినట్లయింది. కళ్ళనీళ్ళతో జాలిగా చూసినట్లయింది. నాకు చెడ్డ కోప మొచ్చినపుడు అలాగే చూస్తుంది. ఇంకో క్షణంలో— 'ఇంకెప్పుడూ అలాంటి మాట లనను. నాతో తిరిగి మామూలుగా మాటాడరా? అంతేకదూ?' అంటుంది.

మా పెళ్ళయి ఇంకా మూడేళ్ళుకూడా నిండలేదు. రెండురోజుల కొకసారి ఇంట్లో భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ పరిస్థితినుండి నేను తప్పించుకోలేను. తప్పించుకోను. జయంతిని తప్పించుకోనీను. అదో అలవాటుగా దాపురించింది.

'అమ్మాయి అంతా చెప్పింది నాకు. అమ్మాయిది తప్పే అనుకో. నువ్వంతలో కోపం తెచ్చుకోవాలా?'

'అదికాదు చిన్నాన్నా' అన్నాడు ఆ ముస లాయనకు ఎదురుగా కూర్చున్నతను. తల పక్కకు తిప్పాను. అతన్ని గమనించాను. అతనికింకా ముప్ఫై ఏళ్ళుకూడా మీద పడ నట్లుంది. చామనఛాయ. మొహంలో సౌమ్యత కనుపిస్తోంది.

'అదికాదు చిన్నాన్నా దాని సంగతి నీకు తెలీదు.' సాధ్యమైనంత మెల్లిగా అన్నాడు. అలా అంటున్నప్పుడు అతని మొహం కందింది. అతని బాధ నాకు బోధపడింది.

ఇవి ఇంటి విషయాలు. అందరికీ వినబడితే బాగుండదు.

ముసలాయన ఇబ్బందిగా కదిలాడు. కళ్ళ జోడులోంచి నన్ను చూశాడనిపించింది. నేను తదేకంగా దేన్నో కిటికీలోంచి చూస్తున్నట్లు ఉండిపోయాను.

నా ప్రక్కన ముసలాయన. ముసలాయన ప్రక్కనే అతను. తక్కిన సీట్లన్నీ ఎవరో గుజరాతీలలా ఉన్నారు. బండి ఎక్కిందగ్గర్నించీ నిమిష నిమిషానికీ సీట్ల క్రింది పెద్ద పెద్ద డబ్బాలలోంచి మిఠాయితీసి తింటూనే ఉన్నారు.

'వనజ మాటలూ చేతలూ నీకెలా చెప్తే తెలుస్తుంది చిన్నాన్నా? చెప్పుకుంటే సిగ్గు. అంతకన్నా నడివీధిలో కొచ్చేసినా నయమనిపిస్తుంది ఆలోచనా వివేకం ఏవీ లేవు చిన్నాన్నా ఆ మనిషిలో.'

'అది కాదురా సుందరం. పోనీ వనజకి ఆలోచన, వివేకం లేవంటున్నావు. నీకున్న జ్ఞానం ఎక్కడ పోయిందిరా?'

'అంతా అయింది చిన్నాన్నా. ఆర్నెల్ల సహవాసం చేస్తే వారు వీరవుతారంటారు అది మా విషయంలో పట్టి అబద్ధం చిన్నాన్నా. నేను అటువేపు మారలేక పోయాను. అది ఇటువేపు వచ్చిందికైనా ప్రయత్నించలేదు. అప్పుడే నాలుగేళ్ళయిందా సంసారం పెట్టి? నా బతుకిలా కాలిపోవా లని రాసిపెట్టి ఉంది.' మూడువేళ్ళతో నుదుటిమీద గీతలా గీస్తూ అన్నాడు సుందరం.

ముసలాయన నిట్టూర్చాడు.

ఈ మధ్య జయంతితో పోట్లాటలెక్కు వయిపోయింది నాకు.

ఉదయం ఆఫీసుకు వెళ్తున్నప్పుడే సాయంత్రం సినిమాకి వెళ్దాం, రడీగా ఉండు అని చెప్పిపోయాను. సారి అందరి మొగుళ్ళలా కాకుండా బుద్ధిమంతుడిలా అయిదున్నర గంటలకే వచ్చేశాను.

'తొందరగా వచ్చేస్తున్నారు! ఇంత ఆలస్యం అయిందేం!' అంది జయంతి మామూలుగానే. ఆమె వాలకంచూస్తే నీదే ఆలస్యం బయల్దేరు అన్నట్లుంది.

జయంతిని చూస్తే నాకెందుకో కసిగా ఉంటుంది. నా యిష్టంతోనే పెళ్ళిచేసినా, నా పెళ్ళికి వచ్చిన ప్రతివాడూ నన్ను అన్యాయం చేశాడనిపిస్తుంది అప్పుడప్పుడు. జయంతి అందరు ఆడవాళ్ళలాగా నాజూకుగా ఉండదనిపిస్తుంది. ఎంత మంచి చీరతెచ్చినా దానిఒంటికి నచ్చదనిపిస్తుంది. జయంతి తప్ప నా కంటికి కనిపించిన ప్రతీ ఆడకూతురూ అందంగా ఉంటుంది. దాంతో జయంతంటే అసహ్యం పెరిగి పోతోంది.

'ఎంతాలస్యమయిందేం ?— ఊరికే — ఏడిండికొచ్చానా ? ఏనిమదికి వచ్చానా?' రెచ్చిపోతూ అడిగాను. ఎందుకలా రెచ్చిపోతానో కూడా తెలీదు.

'అయితే ఎందుకంత కోపం ? నేనే మన్నానని ? తీసుకెళ్తే తీసుకెళ్ళండి. లేక పోతే మానేయండి' అంది జయంతి అదో రకంగా మొహంపెడుతూ. 'ఇలాంటి వెధవ్వేమిటి నువ్వు ?' అన్నట్టుంటుంది ఆ చూపు ఆ మొహం చూస్తేనే నాకు తిక్క రేగిపోతుంది.

'ఎందుకలా గొంతు చించుకుంటావ్ ? మెల్లిగా మాట్లాడలేవూ ? చేతకాదా ?' జయంతంటే అసహ్యం నన్నలా మాటాడిస్తుంది కాబోలు!

'మాటాడుతున్నది మీరా నేనా ?'

అలాంటి సవాళ్ళుకూడా నా కిష్టం లేదు 'అయితే నన్ను తప్పు పడుతున్నా వన్నమాట. అంతటి దానివయ్యా వన్న మాట' — చూపులోనే మసి చేస్తానన్న చూపుతో.

కొంతసేపు పోయింతర్వాత —

'ఇలాంటివి మీకూ నాకూ రోజూ ఉండేవే. అసలు ఇప్పుడు మనం సినిమాకి వెళ్తున్నామా, లేదా?' నవ్వు తెచ్చిపెట్టు కుని అంది.

ఇలా నిలదీసి అడగడంకూడా నా కిష్టం లేదు. 'తీసికెళ్ళనే ఏం చేస్తావ్ ?'

'ఏం చేస్తాను? ఏం చేయగలను? రోజూ నేననుకున్నవి జరిగిపోతున్నాయి కనుక నా ఏం చేయడానికి' చివరి మాటల్లో వణుకునిబట్టి ఏడుస్తోందని తెలిసినా నాలో మార్పుండదు. జయంతి మొహంవేపు చూడకుండా ఉంటే జాలి పుట్టుకొచ్చేదే. కాని ఆమె మొహంచూశాక 'ఛీ. వెధవ గోల. ఇంట్లోఉన్న కొద్దిసేపూ మనశ్శాంతిగా ఉండనీయవు' తిరిగి పాంటు షర్టు వేసుకున్నాను. జయంతి వెనకనే ఉంది. 'ఎక్కడికి వెళ్తున్నారు' అడిగింది.

'నా యిష్టం వచ్చిన చోటికి. మనశ్శాంతి కావాలి నాకు'

'నా ఉనికే అంత కష్టంగావుంటే పోనీ నేనే పక్కింటి కెళ్తాను లెండి. అక్కడే ఓ గంట కూర్చుంటాను. మీరెళ్ళకండి' నేనలా కోపంతో బయటికెళ్తే మరో ఐదారు గంటల వరకూ రానని జయంతికి తెలుసు.

జయంతి మరో పావుగంట వరకూ పక్కింటికెళ్ళదని తెలుసు. బాత్‌రూంలో తలుపేసుకుని ఏం చేస్తుందో కూడా తెలుసు.

జయంతి అటు వెళ్ళగానే నాకు ఆమె మీద జాలి పుట్టుకొస్తుంది. నిజానికేమంత తప్పుచేసిందని? అయినా బెట్టు సడలించను —

ముసలాయన 'ఊఁ' అని మళ్ళీ నిట్టూర్చాడు.

'నీకు తెలియదు చిన్నాన్నా. పెళ్ళికాక ముందు నేను ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. మొహం చూసి మనిషిని అంచనా వేయవచ్చని అంటారు. కానీ వనజ విషయంలో నేను పొరపాటు పడ్డాను. ఏం సుఖపడ్డానో పెళ్ళి అయింతర్వాత ఏడాది కూడా లేదు ఆఫీసులో ఉన్న ఏడెనిమిది గంటలూ హాయిగా ఉంటుంది ప్రాణానికి. నా జీతం నీకు తెలుసుగా చిన్నాన్నా. తమ్ముడు స్కాలర్‌షిప్ మీద చదువుతున్నాడు. హాస్టల్లో భోజనం. వాడి పై ఖర్చులకి మాత్రం పదో పదిహేనో పంపుతున్నాను. చెల్లెళ్ళ పెళ్ళి ఉన్నాయి. అమ్మ, చెల్లెళ్ళూ ఆ ఊరినుంచి రారు ఇక్కడికి. పుట్టిన ఊరు వదిలి రాలేనురా అంటుంది. నా పరిస్థితి తెలుసు. ఆ మూడొ పట్నంలో వాళ్ళందర్నీ ఆపలేనని తెలుసు. నీకు తోచిందేదో పంపించు, సర్దుకుంటాం అంటుంది. నాకు తోచింది పంపుతున్నాను. ఆ డబ్బుతో వాళ్ళు అన్నమే తింటున్నారో, గడ్డే తింటున్నారో నేను ఆలోచించడం లేదు. ఆలోచించి చేసేదేముంది గనుక ఇలాంటి పరిస్థితులలో నగలెక్కడ కొనగల్ను. ఖరీదైన చీరలెక్కడ నుంచి తేగల్ను చెప్పు. రోజూ సాధిస్తుంది. అర్థం

వేసుకోదు. రోజూ ఓ పేపు టిక్కెట్టు మిగిలించవచ్చనీ—మా ఆఫీసు నుండీ ఇంటిక



దూరం తెలుసుగా—నడిచే వస్తాను కాళ్ళు పీక్కుపోతాయి ఇంటికి వచ్చేటప్పటికి రెడీగా ఉంటుంది యుద్ధానికి. ఒకసారి తిన్నంట సీరులో చెప్పాను, పరిస్థితులన్నీ. దానికవేం పట్టువు డబ్బు కావాలి, నేను చచ్చి పోయినా సరే—నా స్నేహితు లంతా అంటారు రోజు రోజుకి నేను చిక్కి పోతున్నాననీ ..' -

సుందరం ఆగిపోయాడు జేబులోంచి రుమాలు తీశాడు పూర్తిగా విప్పి మొహంమీద వేసుకున్నాడు తల వెనక్కి వాల్చి కూర్చున్నాడు

ముసలాయన ఏదో గొణిగడు తిరి వంచుకున్నాడు

సుందరంవేపు చూశాను ఎంతకు ముందు సుందరం బలంగా ఉండేవాడేమో నని పించింది వనజ ఎలా ఉంటుందో కూడా ఊహించుకున్నాను

'టికెట్ ప్లీజు'

రెండు టిక్కెట్లు చూపించాను పక్క న్నప ఆడవాళ్ళ గబ్బాలో ఒకామె ఉందని చెప్పాను ఈ మూడుగంటల ప్రయాణంలో కూడా జయంతి నా ఎదురుగా ఉండడం ఇష్టంలేక అక్కడ కూర్చోపెట్టాను. నిన్నరాత్రి అలా జరిగి ఉండకపోతే ఈ రైలో ఉండేవాడ్ని కాను

నిన్న—

ఉదయం అన్నం సరిగ్గా తినలేదు నేను సాయంత్రం ఆకలితో వస్తానంటూ ఆఫీసుకెళ్ళిపోయాను మూడుగంటలకు విప రీతమైన ఆకలి వేసింది సరోగంట వరకూ అతి కష్టంమీద ఆపుకోగలిగాను. ఆ తర్వాత నా శక్యం కాలేదు జేబులో రూపాయి ఉంది ఈ నెలకి ఇదే ఆఖరి రోజు హోటల్లో శుభ్రంగా టిఫిన్ చేశాను టిఫిను చేస్తున్నపుడు జయంతి మీద విపరీతమైన అభిమానం కలిగింది. జయంతి రూపాయి ఇవ్వకపోతే నా ఆకలి తీరేది కాదు ఎలా దాస్తుందో, ఆన స్వంత ఖర్చులకోసం ఇచ్చిన డబ్బులు నెల చివర్లో అప్పుడప్పుడూ రూపాయి, అర్ధా ఇస్తుంటుంది

ఆరుగంటలకు ఇల్లు చేరాను. జయంతి పడుక్కుని ఉంది.

'సంధ్యవేళ ఈ పడకలేమిటి?' చికాగ్గా అన్నాను

జయంతితో ఈమధ్య ఇలానే మాట్లా డుతున్నాను



# అనోలియమ్


## కోల్డ్ రబ్

**జలుబులను దగ్గులను నివారించే మరొక అమోఘమైన శక్తి**

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు

6 శక్తివంతమయిన ఔషధాలుకల అనోలియమ్ బాగా లోతుకి చొచ్చుకుపోయి గుణం ఇస్తుంది జలుబులు, దగ్గులు చప్పున చల్లగా తగ్గాలంటే అనోలియమ్! అనోలియమ్ తల్లిప్రేమవలె చల్లనిది, అంత శక్తికలది. అనోలియమ్ ఎలా వాడవచ్చునో చూడండి




ఇప్పుడు సీసాలలో కూడా దొరుకుతోంది!

FDS AM 1819 TE

# అనోలియమ్

వెలకూడా సరసమయినదే!

## బంధాలు

వెందుకో—పక్కింటి రాధతో గానీ, ఆఫీసులో టైపిస్టు నిర్మలతో గానీ, ఇంకే ఆడదానితోనైనా మాటాడుతున్నపుడుండే ఉల్లాసం జయంతితో మాటాడుతుంటే రావడంలేదు. నా మాటల్లో ప్రతీ వాక్యాని కొక విట్టుంటుందని వాళ్లంటారు పెళ్ళయిన కొత్తల్లో జయంతి కూడా అంటుండేది 'మీ మాటలు తమాషాగా ఉంటున్నాయి' అని. కాని జయంతితో నాకలా హాస్యంగా మాట్లాడాలని కోరిక లేదిప్పుడు.

ఇదే నా మిత్రుడు శాస్త్రితో అంటే అతనంటాడూ 'నువ్వు హోటల్లో పూరీ తింటున్నావనుకో. నీ ప్రక్కనున్నవాడు దోశె తింటున్నాడనుకో. అప్పుడు నీ కని పిస్తుంది. అయ్యో దోశె తెప్పించుకున్నా బాగుండేదే అని. ఆడవాళ్ళల్లో కూడా అంతే పెళ్ళిచేసుకునే ముందర జయంతిలాంటి అమ్మాయి కోసం నువ్వు తహతహలాడావు పెళ్ళయిపోయింది. కొత్తదనం పోయింది నువ్వు చదువుకున్న వాడివి. నీకింతకన్నా చెప్పలేను జయంతి నా చెల్లెలుకన్నా ఎక్కువ. ఆమె కన్నీళ్ళు చూడకు.'

— నేను ఎంత వద్దనుకున్నా నా స్వరం అలా చికాగ్గా వచ్చేస్తుంది నా స్వరంతో ఆమె మూడ్ మారిపోయిఉంటుంది. 'ఏమీ లేదు ఊరికేనే' అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది అలాకాకుండా నవ్వుతూ నాతో మాట్లాడుతే దాని సొమ్మేంపోయింది అనుకుంటాను ఆఫీసులో పనిచేసి వస్తే ఇంట్లో ఇలాంటి పరిస్థితి చిరాకు కలిగించదూ ? మొహం కడుక్కొని వచ్చి కూర్చున్నాను జయంతి రాలేదు, ఇంతకు మునుపయితే 'తప్పయిపోయింది ఇంకెప్పుడూ అంత రాష్‌గా మాట్లాడను' అంటూ ప్రాధేయపడేది ఈమధ్య అలా బ్రతిమాలడం లేదు. ఏడుగంటలకు —

'భోజనానికి రండి' అంది వంటింట్లోంచే.

'తినను నాకాకలి లేదు' తినకపోవడానికి గల కారణంకూడా నాకు తెలీదు. నా మాటల్లో నాకు కోపంవచ్చిందని తెలియ పర్చాను

దగ్గరగావస్తూ అంది జయంతి. 'ఏం? ఎందుకు తినరు ? మంచి ఆకలిమీద వస్తున్నారు కదా ? అన్నీ వండేశాను' నిష్ఠూరంగా.

'పెట్టు వస్తున్నాను' అన్నాను కోపంగా.

జయతి వడ్డించింది రెండు గంటల క్రితం టిఫిను తిన్నందువల్ల ఆకలిగాలేదు. జయంతి ఇంకా అలాగే కూర్చుని ఉంది. 'నువ్వుకూడా పెట్టుకు తిను.'

'తినాలని లేదు' అంది జయంతి.


# పోటిలేని ప్రజాదరణ గల పోటీ

**ఎంట్రీ ఫీజు లేదు — మీరుకూడా తప్పకుండా ఒక బహుమతి పొందగలరు**

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

మొదటి బహుమతి. ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్

రెండవ బహుమతి ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియోగ్రాం.

మూడవ బహుమతి (100) టోయో జపాన్ మోడల్ వలె 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్స్. ధర రు. 275.

నాలుగవ బహుమతి (10) టోయో జూనియర్ జపాన్ మోడల్ వలె 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్, ధర రు. 250.

**మీరు చేయవలసినది**

ఈ ఖాళీ గళ్ళలో 11 (పదకొండు) నుండి 26 (ఇరవైఆరు) వరకు గల అంకెలు అడ్డంగా నిలువుగా లేక ఎదురెదురు మూలలుగా ఎట్లు కూడినా మొత్తం 74 (డెబ్బది నాలుగు) వచ్చునట్లు చేయవలెను ఒక అంకెను ఒకమారు మాత్రమే ఉపయోగించవలెను. ఎంట్రెన్స్ ఫీజు **ఎంట్రీ ఫీజు లేదు** ఇది ప్రజాదరణకొరకు నడుపబడుచున్న పోటీ పోస్టు చేయుటకు **ఆఖరు** తేదీ 30—11—72 **ఫలితములు** తేదీ 5—12—72 సహాయమునకై మొత్తము 70 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 14 | 10 | 21 | 25 |
| 17 | 23 | 12 | 18 |
| 19 | 13 | 22 | 16 |
| 20 | 24 | 15 | 11 |

పోటీ నిబంధనలు (1) ఎంట్రీలను పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి (2) సవరణలు, దిద్దుబాట్లు గలవి అంగీకరింపబడవు (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది చట్టబద్ధమైనది, ఈ పోటీ విషయంలో యొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీల యొక్క సక్రమము అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో పరిపోల్చి ఖచ్చితంగా చూడబడును బహుమతులు నగదుగా యివ్వబడదు. (5) మొదటి బహుమతి (1) మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సక్రమంగా నున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1) పైన అడ్డంగానున్న మూడు వరుసలతో సమానంగానున్నవానికి ఇవ్వబడును (7) మూడవ బహుమతి (100) మా అఫిషియల్ రిజల్టు యేవరుసలోగాని యే అంకెగాని సమానముగా నున్నవానికి యివ్వబడును (8) నాలుగవ బహుమతిని ఈ డ్రాలో ప్రమోటర్లకు సంతృప్తికరముగా నున్నవని తలచిన పది (10) పోటీదార్లకు యివ్వబడును (9) గెలుపొందినవారు, సదరు బహుమతులను పొందుటకు పోస్టేజీ, ప్యాకింగు, లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను (10) 3 & 4 బహుమతి పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను మరియు మా నిబంధనలకు లోబడి యుండవలెను (11) ఫలితములు ప్రకటింపబడిన వెంటనే లైసెన్సు ఫీజు వగైరా డిపాజిటు చేయుటకు గెలుపొందినవారికి ఒక ఉత్తరము పంపబడును (12) ఫలితములు పంపుటకు 45 పైసల స్టాంపులు పంపవలెను (13) ఒక కుటుంబము ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను (14) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే వ్రాయండి. (15) కటింగ్‌ను లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగములకు ఉంచుకోండి.

Director — Contest Department

**PARKER AGENCIES**

P O Box 1279, Delhi—6.

"ఎందుకు?" అంటూ 'చెయ్యి కడుక్కోవెందుకు నీళ్ళు తీసుకున్నాను. కోపం వస్తోంది నాకు

'నా వంటల్లో బాగులేనట్లు ఫీలవుతున్నాను' అంటూ నా చెయ్యి పట్టుకుంది. ఇంకోక్షణంలో కళ్ళంట నీళ్ళు తిరనాయి.

'ఏం ఏమయింది?' చెయ్యి విదిలించుకుంటూ అడిగాను.

'జ్వరం వచ్చినట్లుంది'

నాకు గొప్ప కోపం వచ్చింది జ్వరం అయితే ఇంత వంట ఎందుకు? పారబోయడానికా? ఆ మాటే అన్నాను

'ఛీ. మూడేళ్ళ సంసారం చేస్తున్నా ఇద్దరి మనుషులకు తిండి ఎంత కావలసి ఉంటుందో తెలీని మొద్దువైపోయావు. ఆఫీసులో నేనెంత కష్టపడుతున్నదీ నీకు తెలీదు. తెలిస్తే ఇలా వేస్టు చెయ్యవు చదువుకున్నా, సంస్కారం, తెలివితేటలూ వేస్టూ లేకపోయింతర్వాత ఎందుకు బతుకు?' కంచంలో చెయ్యి కడిగేసుకున్నాను లోపలి గదిలోకి పోతూ జయంతివేపు చూశాను తలవంచుకుని నేనుతిన్నకంచం ఎత్తుతోంది.

నాకు వెక్కివేస్తూ అంది జయంతి. 'ఈ మధ్య మీరు మారిపోయారు. మునుపటిలా మాట్లాడంలేదు నేనంటేనే మీకు అసహ్యంగా ఉంది. నేను చేసిన తప్పేమిటి?'

'నీవల్ల తప్పేమీ లేదు. సరా? నాదే .. నాదే తప్పు. నేను మూర్ఖుడ్ని' మెల్లిగా మాట్లాడుదామనుకున్నా వ్యంగ్యంగా కర్కశంగా ఉన్నాయి నా మాటలు.

జయంతి మాట్లాడలేదు. మాట్లాడదు కనీసం నా కోపం పోగొట్టడానికి ప్రయత్నమేనా చేయడంలేదు, ఈమధ్య.

పడుక్కుంటూ అంది 'పోనీ నన్ను మా ఊరు దిగబెట్టండి. ఓ నెల్నాళ్ళు ఉండి వస్తాను. ఏమిటో నాకు బెంగగా ఉంటోంది.'

'బెంగెందుకు నేనేం రాక్షసుడి ననుకున్నావా? ఉన్నపాటున మింగేస్తాననుకుంటున్నావా? అంత భయమయితే ఇప్పుడే ఈ క్షణంలో పో' అన్నాను గట్టిగా

'నా అభ్యంతరం లేదు' మెల్లిగా అంది.

గబుక్కున నిలబడ్డాను. 'పద... పెట్టె సర్దుకో'

'అరతే! రైల్లో వచ్చి పడ్డాంగా'

వనజతో పోల్చి చూస్తే జయంతి ఎలాంటిదో అర్ధమవుతోంది.

శాస్త్రి అన్నమాటలూ జ్ఞాపకానికొచ్చాయి.

ఈ మూడేళ్ళలోనూ జయంతి ఓ పువ్వు కూడా కొనిపెట్టమని అడగలేదు.

రైలు ఏదో స్టేషనులో ఆగింది. దిగేశాను. ప్రక్క కంపార్టుమెంటుకు వెళ్ళాను.

'జయంతీ' పిల్చాను.

'ఏం?' అన్నట్లు చూసింది జయంతి

'దిగు' అన్నాను సౌమ్యంగా

'ఎందుకు?' ఆశ్చర్యంగా చూసింది.

'దిగమన్నానా?' కసురుతూ అన్నాను.

తర్వాత నవ్వు వచ్చింది.

జయంతి చేతిలోని పెట్టె అందుకున్నాను.

రైలు కూతవేసి బయల్దేరింది.

నేనిందాక ఎక్కిన కంపార్టుమెంటు నా ప్రక్కనుండే పోతోంది.

సుందరం ముసలాయనతో ఇంకా ఏదో చెప్తున్నాడు .... ■